# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**<u>పత్రికా ప్రకటన.</u>** **తేదీ.<u>15.12.2025.</u>**

## <u>ఎన్.టి.ఆర్. జిల్లాకు సెలెక్ట్ అయిన కొత్త పోలీసు కానిస్టేబుల్స్ లకు వారు తీసుకొను 9 నెలల శిక్షణపై దిశా నిర్దేశం చేసిన పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు</u>

రాష్ట్రంలో కొత్తగా ఎంపికైన కానిస్టేబుళ్ళకు ది.**22.12.2025**వ తేదీ నుండి శిక్షణ మొదలు కానున్న విషయం విధితమే. ఈ క్రమంలో రేపు ది.**16.12.2025**వ తేదీన సదరు కానిస్టేబుళ్లకు రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతులు మీదుగా నియామక పత్రాలను అందించటం జరుగుతుంది.

ఈ నేపధ్యంలో ఈ రోజు పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు ఎన్.టి.ఆర్.జిల్లాకు ఎంపికైన 242 మంది ( 172 మంది పురుషులు, 70 మంది మహిళలు) కానిస్టేబుళ్లతో సమావేశం అయ్యి వారి శిక్షణా కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు చేయవల్సిన పనులపై వారికి దిశా నిర్దేశం చేయడం జరిగింది.

ఈ సంధర్బంగా నగర పోలీసు కమిషనర్ మాట్లాడుతూ........ ముందుగా ఎంపికైన అభ్యర్ధులకు అభినంధనలు తెలియజేశారు. పోలీసు ఉధ్యోగం అనేది ఒక భాధ్యతతో కూడినదని, మీరు ఇక నుండి ఎక్కడకు వెళ్ళినా చాలా హుందాగా వ్యవహరించాలని, రానున్న రోజులలో టెక్నాలజీ చాలా పెరుగుతుంది కాబట్టి మీరు ఈ శిక్షణాకాలంలో శారీరక ధ్రుడత్వంతోపాటు, టెక్నాలజీ పై పూర్తి పట్టు సాధించే విధంగా శిక్షణ పొందాలని, సైబర్ నేరాల నేరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఈ శిక్షణా కాలంలో మీరు సాధించిన మార్కుల ఆధారంగానే మీ పదోన్నతులు ఉంటాయని తెలియజేశారు. పోలీసు స్టేషన్ కు వచ్చే భాదితులతో ముఖ్యంగా మహిళా భాదితులతో సామరస్యంగా వ్యవహరిస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఎలాంటి పరిస్థితులలోనైనా సంయమనం పాటించాలని, ఏ పోలీసు స్టేషన్ లోనైనా మీరే ప్రజలకు దగ్గరగా ఉంటారు మీ వ్యవహార శైలి ఆధారంగా పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందని తెలియజేశారు. ఈ తొమ్మిది నెలల కాలంలో

ప్రతి ఒక్కరూ మీ యొక్క శిక్షణా కేంద్రంలో  మంచి శిక్షణ తీసుకుని అన్నింటిలో ముందు ఉండి ఎన్.టి.ఆర్ పోలీసు కమిషనరేట్ కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

అనంతరం అభ్యర్థులకు పోలీసు కమిషనర్  గారి చేతులు మీదుగా టి షర్ట్, లోయర్ కిట్ ను అంధించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ గారితోపాటు అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు, ఏ.ఆర్.ఏ.డి.సి.పి. శ్రీ కె.కోటేశ్వర రావు గారు, ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

* * *